శక్తి మాసము 08.06.2017

# సహయోగ శక్తి

**1. స్వమానము –** నేను దాని, మహాదాని మరియు వరదానిమూర్త ఆత్మను.

– 'మీ వద్ద ఎంత ఉందో దానితోనే మీరు ఇతరులను ధైర్యవంతులుగా తయారు చెయ్యడము మరియు సహయోగులుగా అవ్వడము వలన మీ సహయోగము సబ్జెక్టులో మార్కులు జమ అవుతాయి.' **– శివ భగవానువాచ**

**2. యోగాభ్యాసము**

1. నేను దాని, మహాదాని మరియు వరదానిమూర్త ఆత్మను... రోజంతటిలో లోతుగా ఈ అభ్యాసమును చెయ్యండి...
2. **భగవానువాచ –** 'ఎవరైతే నిరంతరం యోగిగా ఉంటారో, వారి ప్రతి సంకల్పం, మాట మరియు కర్మ బాబా మరియు రాజ్య స్థాపనా కార్యంలో సదా సహయోగిగా ఉండటం మనకు కనిపిస్తుంది.' నేను నిరంతరం ఒక్క బాబా స్మృతిలో మన్మనాభవగా ఉంటూ సర్వులకు మనసా, వాచ, కర్మణ మనస్ఫూర్తిగా సూక్ష్మంగా మరియు స్థూలంగా సహయోగాన్ని ఇస్తున్నాను...
3. నేను మాస్టర్ ప్రకృతిపతిని... ప్రకృతి కూడా సహయోగం కోసం నా వైపు చూస్తుంది... నేను బాబా స్మృతిలో ప్రకృతికి పవిత్ర వైబ్రేషన్లను ఇచ్చే సహయోగాన్ని చేస్తున్నాను... దీనివలన ప్రకృతి తమోప్రధానం నుండి సతోప్రధానంగా అవుతూ ఉంది...

**3. ధారణ – ఉదారత**

– 'నీదంతా నాది, నాదంతా నీది ఎందుకంటే అంతా ఒక్క బాబాదే. ఈ అనంతమైన వృత్తిలో విశాల హృదయం, పెద్ద మనసును పెట్టండి. ఉదారమైన మనసు అంటే దాత యొక్క భావనలు నిండిన మనసు. తమకు లభించిన గుణాలు, శక్తులు, విశేషతలు అన్నింటిలో మహాదానిగా అవ్వడంలో విశాల హృదయం కలిగి ఉండండి, ఉదార చిత్తులుగా ఉండండి. ఇదే బ్రహ్మా బాబాను ఫాలో చెయ్యడము.' **– బాప్‌దాదా**

**4. చింతన –**

– సహయోగ శక్తికి నా జీవితంలో ఉన్న ప్రాముఖ్యత ఏమిటి?

– ఎన్ని ప్రకారాల సహయోగాలు ఉన్నాయి మరియు వీలవుతాయి?

– సర్వ శ్రేష్ఠమైన సహయోగము ఏమిటి? మరి నేను ఈ సహయోగాన్ని చేస్తున్నానా?

– సహయోగము ఇవ్వడంలో వచ్చే విఘ్నాలు ఏమిటి?

– సహయోగ శక్తి గురించి బాబా చెప్పిన అమూల్యమైన మహావాక్యాలు ఏమిటి?

**5. స్వరాజ్యాధికారుల కొరకు –** ప్రియమైన స్వరాజ్యాధికారుల్లారా! మనం పెద్దలం, పూర్వజులం, బాబా సమానము, పూర్తి సృష్టికి ఆధారమూర్తులము, కనుక జడమైనవి, చైతన్యమైనవారు అన్నీ, అందరూ సహాయం కోసం మన వైపు చూస్తున్నారు. అందరికీ నిస్వార్థ భావంతో సహయోగాన్ని అందించడం మన కర్తవ్యం. తీసుకోవాలన్న కోరిక పెట్టుకోవద్దు. ఇచ్చి పుచ్చుకోవడాలు చేసేవారిని దాని అని అనరు, వ్యాపారి అంటారు. ఎవరైనా నాకు ఇస్తేనే నేను ఇస్తాను అన్నట్లుగా ఉండద్దు. మనం దాత పిల్లలము మాస్టర్ దాతలము. నిరంతరం అందరికీ ఇస్తూ వెళ్దాము.